# వేదాంతశాస్త్రము ఒకటి – మొదటి మాడ్యుల్ – దేవుని గూర్చి మనకు ఏమి తెలుసు

## చర్చా ప్రశ్నలు

1. ఈ పాఠములో మీకు బాగా నచ్చిన, లేక మీరు ముఖ్యముగా నేర్చుకొనిన విషయము ఏమిటి? మీకు ఎలాంటి ప్రశ్నలు ఉండినవి?

2. యేసు క్రీస్తు వ్యక్తిత్వములో కనిపించు ఏ దేవుని గుణములు మీ సృష్టికర్తను గురించి మిమ్మును ఆశ్చర్యపరుస్తాయి? మీ సొంత స్వరూపములో దేవుని చేసుకోకుండా, యేసు క్రీస్తు వ్యక్తిత్వము మిమ్మును ఎలా నివారిస్తుంది?

3. సాధరణ మరియు విశేష ప్రత్యక్షతను గురించి మీ సమూహముకు వివరించండి. తన్ను తాను స్వయంగా బయలుపరచుకొనుటకు దేవుడు ఈ రెంటిని ఏ విధంగా వాడుకుంటాడు?

4. లేఖనములో కాకుండా ప్రకృతిలో దేవుడు బయలుపరచిన విషయములలో నుండి లోకమును గురించి మీరేమి నేర్చుకున్నారు? సృష్టి ద్వారా దేవుని ప్రత్యక్షత మీ అనుదిన జీవితములో మార్పు కలిగించిందా? మీ జవాబును వివరించండి.

5. సాధారణ ప్రత్యక్షత ద్వారా మాత్రమే బయలుపరచబడిన జ్ఞానము నుండి మనం రక్షింపబడలేము. మీ ప్రభువును రక్షకునిగా యేసు క్రీస్తుతో మిమ్మును వ్యక్తిగత సంబంధములోనికి నడిపించుటకు ఆయన విశేష ప్రత్యక్షతను దేవుడు ఎలా వాడుకున్నాడు? మీ చుట్టూ ఉన్నవారికి మీరు పరిచర్య చేయు విధానమును ఇది ఎలా ప్రభావితం చేస్తుంది?

6. దేవుడు ఉన్నాడని నమ్ముటకు నిరాకరించు మీకు తెలిసిన ఒక వ్యక్తిని గురించి ఆలోచించండి. ఒక వ్యక్తి దేవుని ఉనికిని నిరాకరించుటకు కొన్ని కారణములు ఏమైయుండవచ్చు? సాధారణ ప్రత్యక్షత ఈ అపనమ్మకమును ఎలా ఖండిస్తుంది?

7. దేవుని సర్వోత్కృష్టత సిద్ధాంతము మీ క్రైస్తవ జీవితములో మీకు ఎలా ఆదరణ కలిగించి, పునర్నిశ్చయతనిస్తుంది? దేవుని సంపూర్ణ "భిన్నత్వము"లో ఏ విషయము మిమ్మును ఎక్కువగా సవాల్ చేస్తుంది, ఎందుకు చేస్తుంది?

8. యెషయా 55:8-9లో, ఆయన మార్గములు మన మార్గముల వంటివి కావు అని దేవుడు జ్ఞాపకము చేస్తాడు. మీకు అర్థము చేసుకొనుటకు కష్టమైయ్యే కొన్ని దేవుని కార్యములను తెలుపండి. క్రీస్తు మహిమలో నుండి తిరిగివచ్చినప్పుడు దేనిని అర్థము చేసుకొనుటకు మీరు ఎక్కువగా ఎదురుచూస్తున్నారు?

9. దేవుని దైవకృత సిద్ధాంతము ఆయన మన జీవితాలలో ఎల్లప్పుడూ కార్యము చేస్తాడని మనకు చెబుతుంది. మీ జీవితములో దేవుడు కార్యము చేయుట లేదని ఆలోచించునట్లు మీరు ఎప్పుడు ఎక్కువగా శోధింపబడ్డారు? మీ కొరకు ఆయన చూపు స్థిరమైన శ్రద్ధ మరియు దాతృత్వమును గురించి సరిగా అర్థం చేసుకొనుటకు ఏ లేఖన వచనములు పిలుపునిస్తాయి?

10. దేవుని గురించి మన యొద్ద చాలా పరిమితమైన సమాచారం ఉంది అను వాస్తవమును గురించి మీ అభిప్రాయం ఏమిటి? ఇది మీకు ఒక సమస్యయేనా?

**సమీక్ష వాక్యము:** దైవిక ప్రత్యక్షత అనే మూల క్రైస్తవ ఆలోచనను మనము ఈ విధంగా క్రోడీకరించవచ్చు: దేవుని స్వయం-ప్రత్యక్షత, ఎల్లప్పుడూ మానవ ఆలోచనలకు అనుగుణంగా మరియు క్రీస్తు ద్వారా సంపూర్ణంగా ఇవ్వబడినది. దేవుని గురించి మనకున్న జ్ఞానము ఆయన మనకు తనను తాను బయలుపరచుకున్న దాని మీద ఆధారపడియుంటుంది.

**సందర్భ పరిశీలన:** నాలుగు సంవత్సరాల చిన్నబిడ్డ ఒక యూనివర్సిటీలో ఒక లెక్చర్ వింటున్నాడని ఊహించండి. ఆ అధ్యాపకుడు యూనివర్సిటీ విద్యార్థులతో మాట్లాడుతున్నాడు కాబట్టి, ఆ చిన్న బిడ్డకు అర్థం కాని భాషను మాట్లాడుతున్నాడు. ఇప్పుడు ఆ చిన్న బిడ్డ తల్లిదండ్రులు ఆ బిడ్డతో మాట్లాడుటను ఊహించండి. వారు మరొక స్థాయిలో భాషను ఉపయోగిస్తారు — ఆ చిన్న బిడ్డ అర్థం చేసుకొను భాష.

**సమీక్ష ప్రశ్నలు:**

1. మీకు అస్సలు అర్థం కాని లెక్చర్ ను మీరెప్పుడైనా విన్నారా? ఒకవేళ వింటే, మీకు ఎలా అనిపించింది?

2. దేవుని ప్రత్యక్షత మనుష్యులు అర్థం చేసుకొను విధంగా రూపొందించబడింది అను వాస్తవము విషయములో మీరెలా భావిస్తున్నారు? దానిని చదువునప్పుడు మీరు

దేవుని వాక్యమును అర్థం చేసుకోగలరు అని భావిస్తున్నారా? అది మీకెప్పుడైనా అర్థం కాకుండా ఉంటుందా? వివరించండి.

3. లేఖనములో కొన్ని భాగములు ఇతర భాగముల కంటే అర్థం చేసుకొనుటకు కష్టంగా ఉంటాయని మీరెప్పుడైనా కనుగొన్నారా? వివరించండి.

4. దేవుని వాక్యము అస్సలు ఎక్కువ ఆలోచించకుండానే అర్థం కావాలని మీరెప్పుడైనా ఆశించారా? వివరించండి.

5. యేసు క్రీస్తు శిష్యులు తరచుగా ఆయనను అపార్థం చేసుకున్నారు. ఆయన మానవ పదములలో మాట్లాడాడు మరియు కార్యములు చేశాడు, అయినప్పటికీ వారు చాలాసార్లు అర్థం చేసుకోలేకపోయారు. వారు ఈ విధంగా తరచుగా ఆపార్థం చేసుకొనుటను గురించి మీరెలా భావిస్తున్నారు?

6. మీరు ఎక్కువగా ఆలోచించవలసి వచ్చే లేఖన భాగములను చదువుటను మీరు నివారిస్తుంటారా? ఒకవేళ అలా చేస్తుంటే, ఎందుకు చేస్తున్నారు? లేని యెడల, లేఖనములో కఠినమైన భాగములతో మీరెలా వ్యవహరిస్తారు? వివరించండి.

7. మీరు ఎక్కువగా ఆలోచించవలసివచ్చు లేఖన భాగములను చదువుట మీరు నివారిస్తుంటే, దేవుడు మీతో మాట్లాడాలని ఆశించు కొన్ని ప్రాముఖ్యమైన భాగములను మీరు తప్పిపోతున్నారని మీరు భావిస్తున్నారా? వివరించండి.

**క్రియా అభ్యాసములు**

1. లేఖనమంతటిని చదువుటకు తీర్మానం చేసుకోండి — కఠినమైన భాగములను కూడా.

2. కఠినమైన భాగములను అర్థం చేసుకొనుటకు సహాయమును కోరండి. వ్యాఖ్యానాలు, తరగతులు, సంఘ కాపరి లేక ఇతర సంఘ నాయకుడు, లేక ఎక్కువ తెలిసిన ఇతర విశ్వాసి సహాయం మీరు తీసుకోవచ్చు.